తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
www.janamsakshi.org
సోమవారం
12 మే 2025
పేజీలు : 8
Follow :



# టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలలో రేస్ ప్రభంజనం!

**◆రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు.. ◆ విద్యార్థులను అభినందించిన బాణాల వసంత వెంకటరెడ్డి..**

**కోదాడ మే 11 (జనం సాక్షి):**
టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇంజనీరింగ్ కోర్సుల , ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో ఎంట్రన్స్ నిర్వహించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302,పోసాని వంశీ1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871,కుసుమ వీక్షిత 4921, జనగం ఓజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్7731,బి.శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ, మరియు రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు

**దేవరకొండ, మే 11 (జనంసాక్షి)**
సదేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళ వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు ఆదివారం అధ్యక్షుడు ఎన్ వి టీ, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కొంద్ర శ్రీశైలం యాదవ్, అధ్యక్షురాలు సంధ్యారెడ్డి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉన్న అమ్మలందరికీ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని, వారికి చేతనైనంత వరకు సహాయ సహకారాలు చేస్తామని. వృద్ధాశ్రమంలో అమ్మలను వదిలేసిన కొడుకులు బిడ్డలు అనాధలని అన్నారు.ఇకనైనా ఈ వృద్ధాశ్రమంలో ఉన్న తల్లులని కొడుకులు బిడ్డలు వచ్చి వారిని తీసుకపోయి వారి చివరి దశలో వారికి కావలసిన తెచ్చిపెట్టి వారిని సంతోషంగా ఉంచుకోవాలని అన్నారు. తల్లి తన బిడ్డల కోసం కొవ్వొత్తిలా కరిగిపోతూ బిడ్డలకు వెలుగునిస్తుంది, అలాంటి తల్లిని గౌరవించాలని వారిని ఎప్పుడు బాధ పెట్టరాదని అన్నారు. అనంతరం వారికి పండ్లు బ్రెడ్డు అంద జేసి భోజన సౌకర్యం కల్పించినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్ ,రాపోలు నిరంజన్, బత్తుల అమర్, తాళ్ల సురేష్, కె సుజిత్, విజయలక్ష్మి, చిలువేరు సన్నీ, ముత్యాల రవి ,శేఖర్, శ్రీనివాస్ యాదవ్ ,డాన్స్ మాస్టర్ క్రాంతి, వల్ల మల్ల ఆంజనేయులు, ఖాజా, బత్తుల సురేష్, రిషికేష్, గుండాల వెంకటేష్, సన్నీ, జబ్బులు అంజయ్య, రుద్ర, కృష్ణ, జానకి ,మురళి, రాజ్ కుమార్ ,ప్రవీణ్ ,క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఘనంగా సన్మానించిన ఈద్గా కమిటీ

**దేవరకొండ, మే 11 జనంసాక్షి:**



దేవరకొండ పట్టణం నుండి హజ్ యాత్ర కు బయలు దేరుతున్న యాత్రికులకు దేవరకొండ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మక్కా మస్జిద్ లో అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ గారు పూలమాలలతో సన్మానించి, శాలువాలతో సత్కరించి హజ్ యాత్ర కు వెళ్ళేవారికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్మా ట్లాడుతూ ప్రతి ముస్లిం హజ్ యాత్ర కు వెళ్లాలని ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉన్న ముస్లింలు జీవితంలో ఒక్కసారైనా ఖచ్చితంగా హజ్ యాత్ర చేయాలనేది ఇస్లాం మత విశ్వాసంగా చెప్తారన్నారు. ప్రవక్తల అడుగుజాడల్లో నడి చేందుకు ఇది

మిగతా 2లో

# వేసవి సెలవల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి : ఎస్సై బి. ప్రవీణ్ కుమార్

**మునగాల, మే 11(జనంసాక్షి):**
వేసవి సెలవుల్లో పిల్లలకు చదువుల భారం తగ్గిపోయి సెలవు రోజుల్లో హాయిగా గడపడానికి వివిధ చోట్లకి వెళుతుంటారు. వీధుల్లో ఆటలు ఆడుకోవడానికి చెరువుల్లో, బావుల్లో, కాలువలో, ఈతకని, ద్విచక్ర వాహనాలపై స్వారీలు అంటూ కసరత్తులు చేస్తుంటారు. ఈ కసరత్తులు చేసే పిల్లల పట్ల తల్లిదండ్రులు జర జాగ్రత్తగా వహించండి అంటూ మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ పిల్లలను దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులకు ఆదివారం ఓ ప్రకటన ద్వారా జాగ్రత్తలను సూచించారు. అసలే ఎండాకాలం కావడంతో పిల్లలు దానిని లెక్కచేయకుండా ఆటలాడుతుంటారని, గ్రామీణ ప్రాంతాలలో ఉండే పిల్లలు చెరువుల్లో బావుల్లో ఈతలు అంటూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగిల్చిన సంఘటనలు లేకపోలేదు. తల్లిదండ్రులు పిల్లలను చెరువులు, బావుల వద్దకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని సూచించారు. అవసరమైతే తమ పిల్లలకు దగ్గరుండి రక్షణ చర్యలు తీసుకుంటూ ఈత నేర్పించాలని సూచించారు. ఈత వచ్చిందని వదిలేస్తే ఈత రాని వారితోనే ప్రమాదం ఉంటుందని గ్రహించాలన్నారు. సరదాగా వెళ్లి విషాదం జరగకుండా చూసుకోవాలని, ఎండలో ఆటలు ముప్పే... వేసవి సెలవులు పిల్లలందరూ కలిసి ఆడుకునే ఆటలపై ఆసక్తి చూపుతారని, క్రికెట్, గిల్లి దండ, గోలీల ఆటలతో పాటు పొలాల వెంట తిరుగుతూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండలో ఆటలు ఆడుతుంటారని, ఎండలు తీవ్రంగా ఉండడంతో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో చెట్ల నీడన చిన్నారులు ఆడుకునేలా చర్యలు తీసుకోవాలని, ఇంట్లోనే ఉండి ఆడుకునే ఆటలు చెస్, క్యారం బోర్డ్, వైకుంఠపాళీ వంటి ఆటలపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి పట్టునే ఉండేలా చేయడంతో ఈ ఆటలతో పిల్లల మేధస్సు పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేసినట్లు అవుతుందన్నారు.



మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు..
సెలవు రోజులు కావడంతో అందరూ ఇంటి దగ్గరే ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీంతో పిల్లలు ఇంట్లో ఉండే వాహనాలు నడపడానికి ప్రయత్నిస్తుంటారని, పెద్దవారికి చెప్పకుండా వాహనాలు తీసుకెళ్లడానికి లేదా పెద్దలే తన పిల్లలకు సరదా కోసం వాహనాలు ఇవ్వడం పరిపాటిగా మారుతుందని, చిన్నారులు వాహనాలు తీసుకొని రోడ్డు ఎక్కి ప్రమాదాలు బారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇలా చేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, పిల్లలకు ఇవ్వకుండా దూరంగా ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్





కల్లూరు మే 11(జనంసాక్షి)
కల్లూరు పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు టంగుటూరి రాంబాబు యాదశ్రీ దంపతుల కుమారుడు అవినాష్ వివాహ రిసెప్షన్ వేడుక స్థానిక పట్టణ పరిధిలోని డి ఎన్ పి కన్వర్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధూవరులు అవినాష్-శ్రీలిఖిత లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు.ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కల్లూరు లో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలలో టంగుటూరి రాంబాబు యాద శ్రీ దంపతులు, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగా ,మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్య నారాయణరెడ్డి, నారాయణపురం మాజీ సర్పంచ్ అంకిరెడ్డి కనకదుర్గ, కీసర మోహన్ రెడ్డి, భాగం ప్రభాకర్, పరిమి భరత్, ఆలకుంట నరసింహారావు, బొల్లం రామారావు, శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవంలో బత్తులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర నరసింహ, కత్తి మాధవరెడ్డి,జంగా పిచ్చి రెడ్డి, మాజీ సర్పంచ్ శీలం కృష్ణారెడ్డి, పొదిలి వెంకటేశ్వరరావు, ఆలయ నిర్వాహ కమిటీసభ్యులు పలువురు పుర ప్రముఖులు భక్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

❑ ఏ జే రమేష్..సిఐటియు జిల్లా కార్యదర్శి.



భద్రాచలం మే 11 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. భద్రాచల పట్టణ సిఐటియు పట్టణ కమిటీ సమావేశం ఎస్ అజయ్ కుమార్ అధ్యక్షతన కామ్రేడ్ బండారు చంద్రరావు భవన్లో నిర్వహించారు. ఈ దేశవ్యాప్త సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు లాభం చేస్తూ కార్మిక ఉద్యోగులను దెబ్బతీస్తోందని, ఇటువంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పని గంటలను పెంచి తొందని జీతాలు తగ్గిస్తుందన్నారు. సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ 20వ తేదీ స్థానిక ఎండిఓ కార్యాలయం నుండి ప్రదర్శన ఉంటుందని అందులో కార్మికులు ఉద్యోగులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేందర్, గుమ్మడి నాగరాజు, ఎన్ వెంకటలక్ష్మి, పి శివకుమారి, యు రమా, చంటి, ఎన్ సంతోష్, టీ ముత్తయ్య, జె ప్రసాద్, అప్పారి రాము, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఘనంగా సన్మానించిన ఈద్గా కమిటీ



ఒక అవకాశంగా పరిగణిస్తారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులను ఒక్కటిగా చేర్చే ఏకైక ప్రదేశం ఇది అన్నారు. ఐక్యత, అనుబంధం, వినయం, సమానత్వం అనే భావాన్ని హజ్ యాత్ర కలిగిస్తుంద న్నారు. ఇస్లాం మతం ప్రకారం ఉన్న ఐదు బాధ్యతల్లో హజ్ యాత్ర ఒకటి అన్నారు. అనంతరం అందరికి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో 8 మంది హజ్ యాత్రికులతో పాటు మక్కా ఇమామ్ సయ్యద్ మాజీద్ మౌలానా, మహ్మద్ ఇలియాస్ పటేల్, యమ్ ఏ అబ్దుల్ ఖదీర్, సయ్యద్ దస్తగిర్, ఎస్ కె బురానొద్దీన్, మహ్మద్ ముజీబ్, ఖాజా మైనొద్దీన్, మహ్మద్ జాఫర్, మహ్మద్ షకీల్, సయ్యద్ అజీజ్, మహ్మద్ ఫయాజొద్దీన్, యండి సలీమ్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ షఫీఉల్లా, యండి ఖాజా, ఎస్ కె ఇల్యాస్ బాబా, ఎస్ కె మంజూర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సుదర్శన నారసింహ హెూమం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం భారతదేశ సైన్యానికి, కేంద్ర పాలకులకు మద్దతుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతిని పురస్కరించుకొని శ్రీసుదర్శన నారసింహ ఇష్టిని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు తెలిపారు.బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆలయంలో ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.నేటి రాత్రి 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్టు వేణుగోపాలాచార్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు.భక్తులు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## ఇందిరా గిరి సౌర వికాస్ పథకంతో గిరిజనులకు వరం

చంద్రుగొండ, మే 11 (జనంసాక్షి):
పోడు పట్టాదారు గిరిజన రైతులకు ఇందిరా గిరి వికాస్ సౌర పథకం గిరిజనులకు వరమని అశ్వరావుపేట సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ తెలిపారు. ఆదివారం పోడు రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా గిరి సౌర వికాస్ పథకాన్ని ప్రారంభించనున్నారని అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో చంద్రుగొండ మండలం బెండలపాడు లో ప్రారంభించడానికి సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గంలో గిరిజనుల పోడుపట్టాదారుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని దానిలో భాగంగానే అత్యధికంగా గిరిజన రైతులకు లబ్ది చేకూరేలాగా కార్యాచరణ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన లబ్దిదారులు రేసు నాగరాజు పద్దం వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ బాబు తోటమళ్ల కు కవిరత్న జాతీయ పురస్కారం



భద్రాచలం మే 11 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన ఫిజికల్ సైన్స్ స్కూలు అసిస్టెంట్ ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి సురేష్ బాబు తోటమళ్లకు కవిరత్న జాతీయ పురస్కారం లభించింది. ఏలూరులో మే 10 ,11 తేదీలలో జరిగిన శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహితీ సంబరాలలో సురేష్ బాబు తన కవితా గళం వినిపించారు. ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్, శ్రీశ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్ లు ఈ సందర్భంగా సురేషబాబు కు కవిరత్న జాతీయ స్థాయి పురస్కారాన్ని అందించి జ్ఞాపిక, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రపంచ స్థాయిలో భద్రాద్రి ఖ్యాతిని చాటిన సురేష్ బాబు తోటమళ్లను చర్ల మండల విద్యాధికారి, తేగడ హై స్కూలు ప్రధానోపాధ్యాయుడు పీవీ రమణ అభినందించారు. ఇప్పటికే పలు పురస్కారాలు పొందిన సురేష్ బాబు ఇటీవల ప్రకటించిన పది ఫలితాలలో సైన్స్ సబ్జక్ట్ లో నూరు శాతం ఫలితాలు సాధించారు.

# ఎప్ సెట్ ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రభంజనం




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఆదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎప్ సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కె.ఉజ్వన్ 141వ ర్యాంక్, జి.తేజశ్రీ 266వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు సిహెచ్.హన్షిత శ్రీ 695వ ర్యాంక్, టి.అమూల్య 913వ ర్యాంక్, బి.లాస్య 917వ ర్యాంక్, పి.అమిత్ సూర్య 1948, బి.శివమణి 2270, డి జగదీష్ రాజు 2935, వై.ప్రదీప్ 3364, కె.సాయి నందన్ 3977, జి.నవదీప్ రెడ్డి 4003, సిహెచ్.కుశల్ రాజు 5044, సిహెచ్.అక్షయ భారతి 5583, కె.యామిని 5823, ఎం.హన్సిని 5843, వి.బిందుమాధవి 6002, ఎస్.నక్షత్ర 6630, కె.పవన్ కుమార్ 7280, జి.సాయిరాం 8325, ఆర్.ప్రియదర్శిని 8328, ఎం.సాద్విక 8361, సిహెచ్.వైశాలిని 8449, జె.కీర్తన 8989, ఎ.కిషోర్ 9502వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. మొత్తం 160 మంది ఎంపీసీ విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా వీరిలో 1000లోపు 5గురు, 5 వేల లోపు 11 మంది, 10వేల లోపు 24 మంది, 25 వేల లోపు 53 మంది విద్యార్థులు ర్యాంకులను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# దంతెల వాగు పూడ్చివేత

**మునగాల, మే 11 (జనంసాక్షి):**
ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వాగును కొందరు ఆక్రమించి, జెసిబి సాయంతో మట్టితో పూడ్చి వేసిన ఘటన తాడువాయి గ్రామ రెవెన్యూ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. దంతెల వాగు గణపవరం చెరువుకి వరద వాగుగా ప్రసిద్ధి. సుమారు 100 ఎకరాల్లో ఈ వాగు విస్తరించి ఉంది. కాలక్రమేణ కబ్జాలతో వాగు కనుమరుగవుతోంది. వర్షాకాలం వచ్చే వర్షాల వరద ఈ వాగు గుండా వెళ్లి గణపవరం చెరువు నిండుతోందని రైతులు చెబుతున్నారు. అలాంటి చెరువు కొందరు ఆక్రమించి మట్టి పోసి చదును చేస్తున్నారు. గ్రామంలో రోజురోజుకు వాగులు, వంకలు కనుమరుగవుతున్నాయని రైతులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా కబ్జాకు గురైన వాగులను సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## కల్లూరు మండల టిడిపి అధ్యక్షులుగా పోట్రు శ్రీనివాసరావు



కల్లూరు మే 11(జనం సాక్షి)
కల్లూరు మండల టిడిపి అధ్యక్షులుగా మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంఎ టీసీ పోట్రు శ్రీనివాసరావు ఏక గ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం కల్లూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కట్టా గోపాలరావు నివాస గృహంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల ఎన్నిక నిర్వహించారు. ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ ఎన్నికల నిర్వహణఆర్గనైజర్ కేతినేని హరీష్ ఆధ్వర్యంలో కల్లూరు మండల, మున్సిపాలిటీల పరిధిలో టిడిపి నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. కల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లుగా "పోట్రు శ్రీనివాసరావు" ఉపాధ్యక్షులుగా అబ్బూరి శ్రీనివాసరావు కల్లూరు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కట్టా గోపాలరావు ఉపాధ్యక్షులుగా బొల్లంమీసాలకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జాస్తి శ్రీనివాసరావు, కాకర్ల రంగారావు, ధూప కుంట్ల మురళీకృష్ణ, దేవల్ల ఏడుకొండలు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

### డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు సేవ చేయడమే మన అమ్మ హాస్పిటల్ లక్ష్యమని మన అమ్మ హాస్పిటల్ ఎండీ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 44వ వార్డులో నూతనంగా నిర్మించిన వారి స్వంత భవనంలో మన అమ్మ హాస్పిటల్ ను డాక్టర్ సుధీర్ కుమార్ తల్లిదండ్రులు దాచేపలి లక్ష్మి అంజయ్య చేతుల మీదుగా ప్రారంభ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మన అమ్మ హాస్పిటల్ ను ఆదరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా నిర్మించుకున్న భవనంలో మన అమ్మ హాస్పిటల్ ను తన తల్లిదండ్రులు, గురువులు, తనకు సహకరించిన వారందరి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు తమ హాస్పిటల్ నందు తక్కువ ఖర్చుతో అత్యాధునిక ఆర్థోపెడిక్ సర్జన్ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు తాము అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. మాతృ దినోత్సవ సందర్భంగా అమ్మలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, పోతు భాస్కర్, జుట్టుకొండ సత్యనారాయణ, తూముల భుజంగరావు, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హర్ష, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ ఆనంద్ డాంగే, జిల్లా ప్రసాద్, జితేందర్, శ్రీనివాస్, ఉపేందర్, శ్రీనివాస్, ప్రసన్న, ఎగ్గడి శ్రీనివాస్, అంజయ్య, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తప్పనిసరిగా యోగా నేర్చుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ప్రతి విద్యార్థి విద్యతోపాటు యోగా తప్పనిసరిగా నేర్చుకోవాలని సూర్యాపేట జిల్లా బ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి కట్టెకోల పూర్ణచందర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో వేసవి సెలవుల్లో భాగంగా సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు గత 18 రోజులుగా ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైనస్, ఆస్తమా , ఆయాసం వంటి జబ్బులతో బాధపడుతున్న వారికి యోగా ద్వారా శ్వాసకు సంబంధించినటువంటి ప్రాణాయామాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి పిల్లలు యోగ నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. యోగా వలన ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. యోగాసనాలు,ప్రాణాయామముల ద్వారా పిల్లలకు శక్తితో పాటు ఓర్పు, శరీరానికి మానసిక ఉత్సాహం పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యోగ ద్వారా జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లెడ సుదర్శన్ రెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, ఎస్.నాగరాజు, దివ్య రెడ్డి, సిహెచ్.సుజాత, ధనలక్ష్మి,మమత, రమ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా జ్వాలా నరసింహుని కళ్యాణం



చిలుకూరు,మే 11(జనంసాక్షి):
మండల కేంద్రంలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాల సమీపంలో వెలసిన పురాతన జ్వాల నరసింహ స్వామి కళ్యాణాన్ని ఆదివారం పొందూరి రమేష్-నర్మధ దంపతులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు ,దొంతగాని వీరస్వామి, కొండా నరేష్, పొందూరి సైదయ్య, కొడారు రాము, మాదారపు గోవిందు ,నర్సయ్య, సుదర్శన్, కాసాని రమేష్, పూజారి పృధ్వి ఆచార్యులు పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించాలి



**తెలంగాణ ప్రభుత్వం చట్టం తీసుకురావాలి**

**బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**మునగాల, మే 11(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని, ప్రభుత్వ విద్య వ్యవస్థ బలహీనపడుతుందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామీణ పాఠశాలలో 20 మంది విద్యార్థులు మాత్రమే ఉంటున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను, ప్రజా ప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలనే చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలామంది కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కట్టలేక ఆర్థికంగా చితికి పోయి అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ మీద ప్రభుత్వ ఉద్యోగులకు నమ్మకం ఉండాలని, అలా చేస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



**ఆళ్లపల్లి మే 11 (జనంసాక్షి)**
క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మే డే సందర్భంగా సిపిఐ యూత్ ఆధ్వర్యంలో మల్కపురి శేఖర్ స్మారకార్థకంగా నిర్వహించిన రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానం లో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన ఆళ్లపల్లి హరిఫ్ ఎ లెవెన్ టీంకు రూ.20000 ప్లస్ షీల్డ్, ద్వితీయ బహుమతి గెలుపొందిన సంపత్ నగర్ టీంకు 15000 ప్లస్ షీల్డ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్లు క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిపిఐ పార్టీ పుట్టి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ, యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో 38 జట్లు పాల్గొని స్నేహపూర్వకంగా ఆటలు ఆడారని వారందరికీ మరియు మొదటి బహుమతి పొందిన ఆళ్లపల్లి టీంకు, ద్వితీయ బహుమతి పొందిన సంపత్ నగర్ టీంకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఈ టోర్నీకి సహకరించిన వ్యాపారస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని వారన్నారు. ఆటలలో గెలుపు ఓటములు సాధ్యమని స్నేహపూర్వకంగా ఆటలు ఆడుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు గౌరీశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాహిద్,సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు కొమరం హనుమంత రావు, నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య,మాజీ జెడ్పిటిసి గోగ్గేలా లక్ష్మి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కుంట సహదేవ్,మండల నాయకులు దీకొండ మల్లేష్, యూనిస్, లాజర్,కసనబోయిన నరేష్, మద్దెల వెంకటేశ్వర్లు. రమేష్,క్రికెట్ మేనేజ్మెంట్ సభ్యులు ఆరీఫ్,కుంట నవీన్, సమీర్, సాయి, కందిమల్ల కుమారస్వామి, సత్య మోజు వినోద్, నిట్ట ప్రవీణ్, చింత చింటూ, దొంగరి మహేష్, వల్లాల పవన్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులకు ఆశీర్వదించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**కనగల్లు మే 11 (జనంసాక్షి)**
మండలంలోని రేగట్టే గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ నిశ్చితార్థ కార్యక్రమం ఆదివారం రేగట్టేలో జరిగింది. ఈ కార్యక్రమానికిమాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జి జగదీష్ రెడ్డి దంపతులు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దంపతులు , నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ గ్రంథాలయం చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా, మండల పార్టీ అధ్యక్షులు ఆయుత గొని యాదయ్య గౌడ్, రేగట్టే మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య లు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, ఆత్మీయ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ప్రతిభ కళాశాల విద్యార్థులు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఆదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కె.వెంకట రెడ్డి, ప్రిన్సిపాల్ కె.సత్యంబాబు తెలిపారు. ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎప్ సెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2799వ ర్యాంక్ సాధించిన ఆ కళాశాల స్టూడెంట్ కె.అక్యుతను అభినందించి మాట్లాడారు. తమ కళాశాల విద్యార్థులు 9 మంది పదివేల లోపు ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా ఫలితాలతో పాటు ఎంట్రెన్స్ టెస్టులలో కూడా తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలే పరిష్కార మార్గాలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకోగలుగుతామని కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గౌతమి డిగ్రీ కళాశాలలో డిపో అధ్యక్షులు గుండు రమేష్ అధ్యక్షతన జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో ఉద్భవించిన సంఘం ఎస్ డబ్ల్యూఎఫ్ అని, ఆర్టీసీలో అనేక ఐక్య పోరాటాలు నిర్వహించిన దాంట్లో ఎస్ డబ్ల్యూఎఫ్ పాత్ర ఘనసీయమని అన్నారు. 2019 ఆర్టీసీ సమ్మె తర్వాత కార్మికోద్యమంపై ఆంక్షలు ఏర్పడి నేడు ప్రభుత్వాలు మారినా కూడా కార్మికుల సమస్యలను పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. ఆర్టీసీలో యూనియన్ కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, కార్మికుల చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తీసుకొస్తుందని అన్నారు. దీని ద్వారా కార్మికుల ఉద్యమానికి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. లేబర్ కోడ్ లు రద్దు చేయాలని మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేయకపోవడం సరికాదన్నారు. రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ మాట్లాడుతూ 2021, 2025 పిఆర్సిలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం వల్ల ఎదురవుతున్న సమస్యలను, పనిభారాలను తగ్గించాలన్నారు. సిసియస్, పిఫ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. నూతన డిపో కమిటీని ఎన్నుకున్నారు. డిపో అధ్యక్ష కార్యదర్శులుగా దేగల రవి, ఉప్పు లక్ష్మయ్య, కోశాధికారి వేల్పుల వెంకన్న, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కెవి.రెడ్డి, శంకరయ్య,శ్రీనివాస్, యల్లయ్య,వీరస్వామి, ప్రవీణ్,మర్యాద వెంకన్న, ఉపాధ్యక్షులుగా యాకమ్మ, యాదగిరి,సైదులు, రంగు వెంకన్న, బర్పటి వెంకన్న, నాగమల్లు,కమిటీ సభ్యులుగా చైతన్య, ఎలేంద్ర, వీరసోములు, పిచ్చయ్య సురేష్ లను ఎన్నుకున్నారు. సీనియర్ నాయకులు బైరు శ్రీకంట్లం పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్జేసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఖమ్మం (జనంసాక్షి)**
ఖమ్మం నగరం లోని ఆర్జేసి డిగ్రీ కళాశాల 2000బి2003 బిఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు పలుకరించుకు%శీ%టూ సందడి చేశారు. ఆటపాట లతో ఉత్సాహం గా గడిపారు. ఒక్కసారి గా చిన్న పిల్లలు గా మారి పోయి డ్యాన్స్ లతో హుషారు గా గడిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరు కాగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొంటూ ఉల్లాసం గా గడిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాం క్షించారు. తమ కళాశాల నుండి. ఇప్పటి వరకు 25 వేల మంది విద్యార్థులుబయటకు వెళ్ళి వివిధ రకాల



ఉద్యోగాలలో స్థిర పడటం అభినందనీయం అన్నారు. తమ విద్యార్థులు సేవా రంగంలో ఎల్ల వేళలా ముందుంటారని తెలిపారు. ఆర్జేసి కళాశాల అంటే క్రమ శిక్షణ కు మారుపేరని తెలిపారు. దీనిని భవిష్యత్ లోనూ చెప్పు కొనేలా విద్యార్థులు మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ శ్రీనివాస రెడ్డి, బోటనీ లక్ష్మణ్ రావు, ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, పూర్వ విద్యార్థులు రామారావు, నాగమణి, చైతన్య, సుప్రియ, వెంకటేశ్వర్లు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.








# అమరజవాన్లకు నివాళ్లు అర్పించిన కూలీలు

## భారత సైన్యాన్ని జై జై లు

**కారేపల్లి, మే10(జనంసాక్షి) :**
పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారతదేశం నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూర్‌లో వీరోచితంగా అసువులు బాసిన అమర జవాన్లకు ఉపాధీ కూలీలు శనివారం నివాళ్లు అర్పించారు. కారేపల్లి మండలం మాణిక్యారం లో ఉపాధీ పని ప్రాంతంలో కూలీలు యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు నివాళ్లుఅర్పిస్తూ మౌనం పాటించారు. జై జవాన్ అంటూ నినదించారు. భారతదేశం శాంతికాముక దేశమని, దేశంలో శాంతికి, ప్రజల ప్రాణాలను హరించే ఎలాంటి ఉగ్రవాదాన్ని సహించకూడదని సీనియర్ మేట్ భూక్యా లక్ష్మన్ అన్నారు. పాకిస్తాన్ చేస్తున్న దుశ్చర్యలను గట్టిగా తిప్పికొడుతున్న భారత్ సైన్యానికి అభివాదం తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), పోలేపల్లి రవి, భూక్యా కోటయ్య, రమేష్, ప్రసాద్, భూక్యా హర్షు, రాంబాబు, గణేష్, తరుణ్, అశోక్ ,సక్రు, వాల్యా ,సైదా ,వాచ్య , చిన్న వాచ్య ,ధారావత్ పాపా, ఈదర కోటేశ్వరరావు, పోతర్ల నాగయ్య, మోతుకూరి రామారావు, కునుసోత్ వెంకట్రామ్, జయమ్మ, కల్పన, కవిత, లక్ష్మి, పద్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా బాల భవన్ లో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సైంటిస్ట్ అనంతల రవి సహకారం అందించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన అభివృద్ధి కమిటీ సభ్యులు కవి హమీద్ ఖాన్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు వెన్న కవిత, డెంటిస్ట్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ నిష్ణాతులైన గురువులు ఉన్న బాల్ భవన్ లో అందించే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అంతకుముందు నటరాజ్ స్వామి విగ్రహానికి, సరస్వతి మాత చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తమ తల్లులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా కొందరు తల్లులు భావోద్వేగానికి లోనయ్యారు. వారు మాట్లాడుతూ బాల్ భవన్ లో మాతృ దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. చిన్నతనంలోనే పిల్లలకు మన సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. మెజేషియన్ శ్రీకాంత్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దేశ సరిహద్దుల్లో భారత సైనికుల పోరాటపటిమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి, దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమ, అనిల్, సాయి, వీరయ్య, పద్మ, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక రైతు సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు : బట్టుపల్లి అనురాధ

సిపిఐఎం పట్టణ కమిటీ సమావేశానికి కార్యవర్గ సభ్యుడు వనం రాజు అధ్యక్షతన ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ ఎం పార్టీ పూర్తి మద్దతు తెలుపుతూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టి పల్లి అనురాధ అన్నారు. దేశంలో 15 సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ బిజెపి దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకే వత్తాసు పలుకుతూ కార్మికుల చట్టాలను కార్పోరేట్ శక్తులకే అనుకూలంగా చట్టాలు మారుస్తున్నారు వీటికి వ్యతిరేకంగా కార్మికులకు కర్షకులకు స్వతంత్రం రాక ముందు హక్కులను సాధించుకున్న చట్టాలను కాపాడుకునేందుకు వారు తలపెట్టిన సారధిక సమ్మెకు భువనగిరి పట్టణ కమిటీ పూర్తి మద్దతు తెలుపుతుంది. ఎందరో ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కి కార్పొరేట్ సంస్థలకు జేబులు నింపే విధంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ గా చిత్రీకరించి ది అన్నారు. వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎన్నికల ముందు నరేంద్ర మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రభాలు బలికి ప్రజలను నమ్మించి మోసం



చేశారు 10 సంవత్సరాల కాలంలో చిన్న మధ్య తరగతి పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయని స్విస్ బ్యాంకు లో ఉన్న అక్రమ సంపాదనంతా వెలిక్కి తీసి ప్రజలకు పంచుతానని చెప్పి బడా పెట్టుబడుదల జేబులు నింపే విధంగా కార్మిక చట్టాలను మారుస్తూ బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు వారికి దూచిపెడుతున్నారని విమర్శించారు దేశవ్యాప్త సమ్మెలో పార్టీలకు అతీతంగా సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుంది భువనగిరి పట్టణంలోని అనేక సమస్యలు ప్రజలు కొట్టుమిట్లు ఆడుతున్నారు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి ధరలతోపాటు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారు పనులు లేక పస్తులుండి పరిస్థితి వస్తుంది బిజెపి తర రాష్ట్రాలలో తెలంగాణకు వలస కార్మికులుగా వచ్చి పని చేస్తున్నారు బిజెపి ఏలుతున్న రాష్ట్రాల్లో కార్మికులకు పనులు కల్పించడంలో విఫ్లమయ్యారు ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు గంగ మల్ల బందెల ఎల్లయ్య కమిటీ సభ్యులు చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఈఓ గవ్వ జ్యోతి**

**రామన్నపేట, మే 11 (జనంసాక్షి):**
వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట ఎంఈఓ గవ్వ జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే నెల 15 వ తేది నుండి 15 రోజుల పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ శిబిరంలో ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు అలాగే స్పోకెన్ ఇంగ్లీషు, చిత్రలేఖనం తదితర విభాగాల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట, జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల ఇంద్రపాలనగరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంకి లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల పరిసర ప్రాంత విద్యారులు ప్రధానోపాధ్యాయులను సంప్రదించి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొండమల్లేపల్లి, మే 11 ( జనంసాక్షి ): స్నేహితులు కష్ట సుఖాల్లో వెన్నంటే ఉండాలని, అప్పుడే స్నేహానికి సార్థకత చేకూరుతుందని సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత చిట్టెడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిద్ధార్థ తెలుగు మీడియం పాఠశాలలో 2001-02లో పదో తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, మారం వెంకట్ రెడ్డి, తేరటిపల్లి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్, చంద్రమౌళి, చక్రధర్, సులేమాన్, గీతారాణి, వెంకట్బాబు, నాటి విద్యార్థులు అబ్దుల్ రహీం, జూలూరి శ్రీనివాస్, ఆనంద్, బాసు, బాబ తదితరులు పాల్గొన్నారు.




# లోకంలో అమ్మ ప్రేమను మించింది ఏదీ లేదు

## రాపర్తి నాగమ్మ ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): అమ్మ ప్రేమకు మించిన ప్రేమ ఈ లోకంలో ఏదీ లేదని, అమ్మ ప్రేమలో స్వార్థం ఉండదని రాపర్తి నాగమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ దుర్గ ఫోటో స్టూడియో అధినేత రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మదర్స్ డే సందర్భంగా రాపర్తి నాగమ్మ ఫౌండేషన్ రాపర్తి బేబీ స్టూడియో ఆధ్వర్యంలో సూర్యాపేట పాత బస్టాండ్ ఎదురుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ దినోత్సవ సందర్భంగా తమ తల్లిని గుర్తుకు చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరు కూడా సేవా కార్యక్రమంలో పాల్గొంటూ పిల్లలకు సేవా కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి మన్సూర్ గౌడ్, మాందాస్ అభిరామ్, సాయిరాం, రాపర్తి చరణ్, నందిని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టీజీఎంసెట్ లో సత్తా చాటిన మిర్యాలగూడ విద్యార్థులు

మిర్యాలగూడ, మే 11 (జనంసాక్షి) టీజీ ఎంసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకులను సాధించారు. మిర్యాలగూడ పట్టణములోని నాగార్జున నగర్ కు చెందిన అంబటి వీరనారాయణ చంద్రకళ దంపతుల కుమారుడు అంబటి నచకేతు రాష్ట్రస్థాయిలో102వ (%ఎ.అశీ 2522జు%08113) ర్యాంకును, అదేవిధంగా నందిపాడు రోడ్డులో నివాసముంటున్న విశ్వనాథుల వైకుంఠ చారి నాగమణి దంపతుల కుమారుడు విశ్వనాథుల శ్రీహర్ష రాష్ట్ర స్థాయిలో 441వ (%న్.అశీ 2524ఞ%23178)ర్యాంకును సాధించారు. పదవ తరగతి వరకు మిర్యాలగూడ చదివిన వీరు ఇంటర్మీడియట్ ను హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుకున్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను పొందిన అంబటి నచకేతును, విశ్వనాథుల శ్రీహర్షను తల్లిదండ్రులు బంధువులు స్నేహితులు అభినందించారు.





# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

## ఎన్. పి.ఆర్.డి.జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



రామన్నపేట, మే 11 (జనంసాక్షి): వికలాంగుల హక్కుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఎంపీ ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తా దగ్గర ఎన్ పి ఆర్ డి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16 ,17 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంత్యోదయ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోట లో వికలాంగులకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. 2010 నుండి పెన్షన్ పొందుతున్న వికలాంగులకు యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని, స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించి రోజుకు 600 రూ. ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే ధర్నాకు మండలంలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల అధ్యక్షులు బలుగూరు అంజయ్య మండల కార్యదర్శి గిరికల లింగస్వామి మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ మండల కమిటీ సభ్యులు పున్న శ్రీధర్, నరసింహ, భాషయ్య, క్రాంతి కుమార్, సత్యనారాయణ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం




దేవరకొండ పట్టణంలోని ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు దోస్త్ ఆన్లైన్ ద్వారా మే 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే10 వ తేది నుంచి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చని సూచించారు. దోస్త్ కోడ్ 4026 తో బి.ఎ,ఈ హెచ్ పి,బీకాం సి ఏ,బి ఎస్ సి, ఎంపీసీఎస్, బీ జెడ్ సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థులు కళాశాల కార్యాలయంలో దోస్త్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య ,అడ్మిషన్ కోఆర్డినేటర్ జి.కోటయ్య 9392456346, 9951213860 నెంబర్ లను సంప్రదించాలని కోరారు.



జనం సాక్షి @ దేవరకొండ

# 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి :డబ్బికార్




మిర్యాలగూడ, మే 11 (జనంసాక్షి) కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్మిక కర్షక రైతు కూలీ, వ్యవసాయ కూలీల, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని దాని ద్వారా కార్మిక సంక్షేమం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు కొత్త చట్టాలతో కనీసం కార్మిక సంఘాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని కార్మిక సంక్షేమం హక్కులు కాలరాస్తాయని చెప్పారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికుల ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పాదూరి శశిధర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రెమిడల పరుశురాములు, ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధన, యూటీఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్ చారి, టప్రా జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, రామారావు, సైదులు, కువన్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించిన దీక్షిత్

కొండమల్లేపల్లి, మే 11 ( జనంసాక్షి ): మండల కేంద్రంలోని పాతూరు కాలనీకి చెందిన నల్లగాను శ్రీనివాస్-ఈదమ్మ దంపతుల కుమారుడు దీక్షిత్ ఆదివారం వెలువడిన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో 3531 ర్యాంకు సాధించాడు. పదో తరగతి వరకు స్థానిక శ్రీకృష్ణవేణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో, ఇంటర్ హైదరాబాద్ నారాయణ జూనియర్ కళాశాలలో చదివాడు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే మంచి మార్కులు సాధించినట్లు తెలిపాడు. భవిష్యత్‌లో మెకానికల్ ఇంజనీర్ రాణించడమే తన లక్ష్యమని అన్నాడు. ఉత్తమర్యాంకు సాధించిన దీక్షిత్ ను వారి తల్లి దండ్రులు, బంధుమిత్రులు, పట్టణ ప్రజలు తదితరులు అభినందించారు.